క్లుప్తంగా

పారిశుధ్యం మెరుగుకు చర్యలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రతి వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు చేపట్టాల్సిన బాధ్యత సచివాలయ శానిటరీ సెక్రటరీలపై ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. మంగళవారం ఆమె తన చాంబర్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్, శానిటరీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. పారిశుధ్యం విషయంలో ప్రజల నుంచి ఫిర్యాదు రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త పడేయకుండా ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా జరగాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గౌని శ్రీరామిరెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

బెళుగుప్ప: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సుబ్బరాజు మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కులగణన సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఈ నెల 9 నుంచి నిర్వహించే డీవార్మింగ్ కార్యక్రమం విధివిధానాలు వివరించారు. అలాగే జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మాధవరెడ్డి, పీఆర్ జేఈ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు రమణమూర్తి, పాండు, శమంతకమణి, మమత, అశోక్, ఉమాశంకర్, శ్రీరాములు, రవికుమార్, వెంకటేశులు, గోపాల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



తహసీల్దార్ రామాంజనమ్మ

బొమ్మనహాళ్: తహసీల్దార్ రామాంజనమ్మ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు అన్నమయ్య జిల్లాకు బదిలీ కావడంతో కర్నూల్ జిల్లాలోని కలెక్టరేట్‌లో పనిచేస్తున్న రామంజనమ్మ బదిలీపై బొమ్మనహాళ్ తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ సుజాత, ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్ఓల సంఘం అధ్యక్షురాలు సుజాత ఆమెకు స్వాగతం పలికారు.

శరవేగంగా రోడ్డు పనులు

శెట్టూరు: మండలంలోని యాటకల్లు, కన్నేపల్లి రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. వారం రోజుల క్రితం యాటకల్లుకు వచ్చిన ఎంపీ తలారి రంగయ్య కన్నేపల్లి రోడ్డుకు భూమిపూజ చేశారు. రోజుల వ్యవధిలోనే రోడ్డుపనులు పూర్తి చేసేలా పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులతో కలసి ఎంపీ రోడ్డు పనులను పరిశీలించారు. పనులు వేగంగా, నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, నాయకులు గోళ్ల సూరి, దొణస్వామి, కోనాపురం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు తప్పనిసరి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి

కూడేరు: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని రెవెన్యూ, పోలీసు సిబ్బందికి డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన కూడేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న గదులు, పరిసరాలను పరిశీలించారు. వెలుతురు, నీటి వసతి, దివ్యాంగులకు ర్యాంప్ సౌకర్యం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట సీఐ శివరాముడు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పక్కాగా ఓటరు జాబితా



మాట్లాడుతున్న తహసీల్దార్ రత్న రాధిక

కూడేరు: ఓటరు జాబితా పక్కాగా ఉండాలని తహసీల్దార్ రత్న రాధిక సూచించారు. మంగళవారం తన చాంబర్‌లో బీఎల్ఓలతో ఓటరు జాబితాపై తహసీల్దార్ సమీక్షించారు. ప్రకటించిన ఓటరు తుది జాబితాలో ఓటర్ల ఫోటోలు సరిగాలేకపోతే బాగున్న ఫోటోలు జత చేసి పంపాలన్నారు. ఓటర్లు మార్పు, చేర్పు, తొలగింపుల విషయంలో అశ్రద్ధ చూపొద్దన్నారు. పొరబాట్లు చోటు చేసుకుంటే మీరే బాధ్యులవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, ఆర్ఐ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

‘సిద్ధం’ విజయవంతం చేద్దాం

- కార్యకర్తల సమావేశంలో ఎంపీ తలారి రంగయ్య



కుందుర్పిలో మాట్లాడుతున్న ఎంపీ, సమన్వయకర్త తలారి రంగయ్య

కుందుర్పి: జిల్లా కేంద్రం సమీపంలోని రాప్తాడు వద్ద ఈ నెల 11న జరగనున్న ఎన్నికల శంఖారావం సిద్ధం సభను విజయవంతం చేద్దామని ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ గిడ్డంగిలో సిద్ధం సభకు సంబంధించి మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగి మరోసారి జగనన్న సీఎం అవుతారన్నారు. సిద్ధం సభకు ప్రతి పంచాయితీ నుంచి నాయకులు తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సచివాలయ కన్వీనర్ రాము, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు ఈరన్న, రాజగోపాల్, సర్పంచులు మారుతేశ్వరి, ప్రభాకర్, గంగాధర, ఎంపీటీసీ గంగమ్మ నాయకులు దొడగట్ట సూరి, దొణస్వామి, అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి



బ్రహ్మసముద్రంలో మాట్లాడుతున్న ఎంపీ రంగయ్య

బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు , అనిమేటర్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ఈ నెల 11న రాప్తాడు వద్ద సీఎం జగన్ నిర్వహించే సిద్ధం కార్యక్రమం విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , జెడ్పీటీసీ ప్రభావతి , ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు, వైస్ ఎంపీపీ వెంకటేష్ నాయక్, సర్పంచులు పూజ, వెట్టిగారి మంజునాథ, గోవిందప్ప , ఆదినారాయణ రెడ్డి, ఎంపీటీసీలు బూసప్ప , నాగలక్ష్మి , నరసింహ , తిప్పేస్వామి, నాయకులు గంగాధర, అంజనేయులు , గోళ్లసూరి , చంద్రశేఖర్‌రెడ్డి, జిన్నా మల్లి, నజీర్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



బొమ్మనహాళ్‌లో మెట్టు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన దృశ్యం



కణేకల్లులో మాట్లాడుతున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్/కణేకల్లు: వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 11న అనంతపురంలో జరిగే సిద్ధం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మంగళవారం మధ్యాహ్నం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మెట్టు మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్ట చతుష్టయంతో యుద్ధానికి సిద్ధం కావాలన్నారు. మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దింపడమే లక్ష్యంగా టీడీపీ, బీజేపీ, జనసేన కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సంక్షేమ ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి, మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, మాజీ ఎంపీపీ లాలుసాబ్, వైస్ ఎంపీపీ రమేష్, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, సచివాలయ కన్వీనర్ రామాంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కణేకల్లులోని బిస్మిల్లా ఫంక్షన్‌హాలులో మంగళవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద్రర్భంగా మెట్టు మాట్లాడుతూ పేద, నిరుపేద ప్రజలు, అక్కాచెల్లెమ్మలు, రైతులు, విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే జగనన్న మరోసారి సీఎం కావాలన్నారు. చంద్రబాబు ఎన్నిపార్టీలతో పొత్తులు పెట్టుకున్నా ఓటమి తప్పదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీపీ హెచ్.సంధ్య, వైస్ ఎంపీపీ లీలావతి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, నాయకులు కోకుర్తి జయరామిరెడ్డి, పాటిల్ చెన్నకేశవరెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, హనుమంతరావు, యంద్రకాయల వన్నూరప్ప, వన్నూరుషా, టీఎస్ఎస్ రౌఫ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

బొమ్మనహాళ్ మండలంలోని లింగదహాళ్ గ్రామానికి చెందిన 30 టీడీపీ కుటుంబాలు మంగళవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓబులేసు, గాదిలింగ, రాకేష్, తిప్పేస్వామి, వెంకటేష్, ఆనంద్, లింగప్ప, లోకేష్, మల్లప్ప, ప్రసాద్, ఈరన్న, రామాంజి, ఎర్రిస్వామి, మల్లి, వన్నూరుస్వామి, శీనా, లక్ష్మన్న, విజయ్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారు మాట్లాడుతూ గ్రామంలో కొల్లాపురమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళాలు అడిగేందుకు వెళ్తే మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు దేవాలయానికి చందాలు ఇస్తామని బలవంతంగా టీడీపీ కండువాలు కప్పి ఫోటోలు తీసి పచ్చ మీడియాల్లో ప్రచారం చేసుకున్నారన్నారు. మేము వైఎస్సార్‌సీపీలోనే ఉంటామన్నారు. అలాగే నేమకల్లు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బెల్లి రామాంజినేయులు వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు.

పచ్చదొంగలొస్తారు జాగ్రత్త..

రాయదుర్గం: ఎన్నికలు సమీపిస్తుండడంతో మాయమాటలతో మోసగించేందుకు పచ్చ దొంగలొస్తున్నారని, వారి పట్ల ప్రజలంతా జాగ్రత్త వహించాలంటూ ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డులో ఆయన విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకుడు పొరాళ్ల శివా, కౌన్సిలర్లు ఐనాపురం మంజు, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, షబ్బీర్, వన్నూర్‌స్వామి, పకృద్దీన్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, కడ్డిపుడి నజీర్, బాబు, వార్డు ఇన్‌చార్జులు గంగాధర, పాటిల్ వెంకటరెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పంట నమోదు పరిశీలన



పంట నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ లక్ష్మానాయక్

బొమ్మనహాళ్: మండలంలో జరుగుతున్న పంట నమోదు ప్రక్రియను మంగళవారం రాయదుర్గం వ్యవసాయ శాఖ ఏడీ లక్ష్మానాయక్ పరిశీలించారు. మండలంలోని ఉంతకల్లు, హరేసముద్రం, గోవిందవాడలోని పొలాల్లో ఆయన పర్యటించారు. పంట నమోదు వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. రైతులు రబీ సీజన్‌లో సాగుచేసిన పంట వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 6,260 ఎకరాల్లో ఈ–కేవైసీ నమోదవడంతో 92 శాతం పూర్తయినట్లు ఏడీఏ తెలిపారు. కార్యక్రమంలో రాయదుర్గం టెక్నికల్ ఏఓ అహమ్మద్‌బాషా, బొమ్మనహాళ్ ఏఓ సాయికుమార్, సిబ్బంది రామాంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

‘నులి పురుగులు నిర్మూలిద్దాం’

గుమ్మఘట్ట: ఈ నెల 9న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యుడు రమేష్ తెలిపారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 19 సంవత్సరాల్లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తామన్నారు. వైద్యులు బాలాజీనాయక్, సీహెచ్‌ఓ మురళీధర్, సూపర్‌వైజర్లు జయమ్మ, ఆదిబయమ్మ పాల్గొన్నారు.

‘నల్లి’ నివారణపై అవగాహన

విడపనకల్లు: మండలంలోని పాల్తూరులో మిరప పంటకు సోకిన ‘నల్లి’ నివారణకు సంబంధించి జిల్లా కేంద్రానికి చెందిన డీఆర్సీ టీం సభ్యులు మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. నల్లి నివారణకు ఎకరాకు కాంటాక్టు ప్లస్ 400 మిల్లీ లీటర్లు, నేటివో 160 గ్రాములు, అమిస్టార్ టాప్ 200 మిల్లీ లీటర్ల చొప్పున వారానికి మూడు సార్లు పిచికారీ చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఏఓ మద్దిలేట్, ఏఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గం: కర్ణాటక రాష్ట్రం నుంచి రాయదుర్గం వైపు వస్తున్న ఓ ఈచర్ వాహనంలో నాలుగు మద్యం బాక్సులు పట్టుబడ్డాయని సెబ్ సీఐ మురళీమోహన్‌నాయక్ తెలిపారు. సోమవారం రాత్రి సరిహద్దు ప్రాంతం మారెమ్మ ఆలయ సమీపాన ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించగా మద్యం పట్టుబడిందన్నారు. సెబ్ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు మద్యం తీసుకువస్తున్న వ్యక్తి, వాహన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు పంపారన్నారు. వాహనాన్ని సీజ్ చేశామన్నారు. మద్యం విక్రయించినా, రవాణా చేసిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

గుమ్మఘట్ట: కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీలులు అరెస్టు చేశారు. వివరాలు.. మండలంలోని గోనబావిలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న కురుబ ఎర్రిస్వామి నుంచి మంగళవారం 18 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు.

విడపనకల్లు: మండలంలోని చెక్‌పోస్టు వద్ద కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 650 హైవార్డ్స్, 30 బ్యాగ్ పైపర్ విస్కీ, 180 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ హుస్సేన్ సాబ్ తెలిపారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’కు స్పందన



ఉరవకొండ మండలం చిన్నముస్టూరులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



కణేకల్లు మండలంలోని పులచెర్లలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఉరవకొండ: మండలంలోని చిన్నముస్టూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు పావని, వెంకటేష్‌నాయక్, కుముద, అర్జున్ దాదాపు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యూకేటర్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంఓని కొర్రకోడులో సర్పంచ్ చంద్రశేఖర యాదవ్ అధ్యక్షతన మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొర్రకోడు, హంసాయపల్లి, కొర్రకోడు డ్యాంకు చెందిన 510 మందికి వైద్య సేవలందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి, వైద్యులు లక్ష్మీనారాయణ, శైలజ, రాజేష్ నాయక్, కిషోర్ కుమార్, సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీవిద్య, ఏఎన్ఎం వసుంధర, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని పులచెర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం నుండి సాయంకాలం వరకు నిర్వహించిన వైద్యశిబిరంలో డాక్టర్లు విజయకుమార్‌నాయక్, పావని, చంద్రశేఖర్‌నాయక్ 385 మందికి సేవలందించారు. కార్యక్రమంలో సర్పంచు బోయ రవి, నాయకులు బోయ నాగరాజు, రవిప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఎంపీ పరామర్శ

కళ్యాణదుర్గం రూరల్: పట్టణానికి చెందిన హోమ్‌గార్డు బిక్కి సుధాకర్ కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో సుధాకర్ ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. 15వ వార్డు ఇన్‌చార్జ్ తలారి శ్రీకాంత్, కురుబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి, కౌన్సిలర్ లక్ష్మన్న, డీలర్ పూజారి రమేష్, గోళ్ల సూరి తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లులో పట్టపగలే చోరీ

కణేకల్లు: పట్టణంలోని రామనగర్‌లో మంగళవారం పట్టపగలే ఓ ఇంట్లో చోరి జరిగింది. వివరాలు.. నేసే రాధ, శ్రీనివాసులు రామనగర్‌లోని బస్టాండ్ ప్రాంతంలో బజ్జీలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. కూతురు నందిని ఇంటర్ చదువుతోంది. రాధ సోమవారం ఉదయం రాయదుర్గంలోని బంధువుల ఇంటికెళ్లింది. మంగళవారం కూతురు కాలేజీకి వెళ్లగా.. శ్రీనివాసులు మధ్యాహ్నం 12.30 గంటలకు ఇంటికి తాళం వేసి హోటల్‌కు వచ్చాడు. ఊరి నుంచి మధ్యాహ్నం 2 గంటలకు ఇంటికొచ్చిన రాధ తలుపులు తెరిచి ఉండటాన్ని చూసి అవాక్కైంది. ఐదు తులాల బంగారు ఆభరణాలతోపాటు బీరువాలో దాచి ఉంచిన రూ.6 వేల నగదు చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

ఎన్నికల పోరుకు సిద్ధమవండి



విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- 11న సీఎం సభ విజయవంతం చేద్దాం
- నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: ఎన్నికల పోరుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా సిద్ధం కావాలని, వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా బరిలో దిగాలని పార్టీ శ్రేణులకు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక దేవాంగ ఫంక్షన్ హాల్‌లో పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 11న రాప్తాడు వద్ద జరిగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

13న నాగిరెడ్డిపల్లి నుంచి ఎన్నికల ప్రచారం

ఈ నెల 13 నుంచి కూడేరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా రెండు నెలల పాటు నాయకులు, కార్యకర్తలు కష్టపడాలన్నారు. అలాగే ఈ నెల 16 నుంచి ప్రతి మండల కేంద్రంలో వైఎస్సార్ ఆసరా సభలు నిర్వహిస్తామన్నారు. అంతకుముందు జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ కమలపాడు రాజశేఖర్‌రెడ్డి మృతిపై విశ్వేశ్వరరెడ్డి అధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఒక నిమిషం మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపీపీలు నారాయణరెడ్డి, నరసింహులు, దేవిభాయి, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, జెడ్పీటీసీలు ఏసీ పార్వతమ్మ, హనుమంతు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, కమ్మ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌లు తేజోనాథ్, వెంకటేష్, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, బెళుగుప్ప శివలింగప్ప, జేసీఎస్ కన్వీనర్లు ఆసీఫ్, ఉస్మాన్, దేవేంద్ర, శ్రీనివాస్, హావళిగి భరత్‌రెడ్డి, విడపనకల్లు కన్వీనర్ బసన్న, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, పెన్నహోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

కేశవ్.. ఉరవకొండ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

ఉరవకొండ పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చర్చకు సిద్ధం కావాలని, అవసరమైతే శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బసవరాజులు సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక పాత గాంధీ చౌక్ నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయం వరకూ, లాలుస్వామి పీర్లచావిడి వద్ద రూ 25 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ముందుగా గాంధీచౌక్ వద్ద గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులతో కలసి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఉరవకొండ పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.10 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. టీడీపీ నేతలు అభివృద్ధి జరగలేదని ఆరోపించడం సిగ్గుచేటన్నారు. ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, వార్డు సభ్యులు ఓబుళమ్మ, పద్మావతి, శర్మాస్, రేణుక, వాసుదేవుడు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు సలీం, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



మాజీ ఎమ్మెల్యే విశ్వను సన్మానిస్తున్న జీడిపల్లి వాసులు

బెళుగుప్ప: జీడిపల్లి రిజర్వాయర్ మూలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలుకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కృషి చేశారని జీడిపల్లి వాసులు కొనియాడారు. మంగళవారం ఉరవకొండలోని దేవాంగ కల్యాణమంటపంలో మాజీ ఎమ్మెల్యేను జీడిపల్లి గ్రామస్తులు పార్టీ మండల నాయకులతో కలసి గజమాలతో సన్మానించారు. జీడిపల్లి వాసులు మాట్లాడుతూ తమ గ్రామానికి ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ అమలుకు రూ.82.6 కోట్ల మంజూరుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ఉరవకొండ పర్యటనలో ఆమోదం తెలిపారన్నారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవచూపారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, మండల ఉప కన్వీనర్ కరుణాకర్, పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బండారు మోహన్, జీడిపల్లివాసులు డీలర్ గాలి బ్రహ్మయ్య, గంగాధర్, పి.బ్రహ్మయ్య, రామన్న, మారుతి, మహేంద్ర, పరివర్దన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

రాయదుర్గం రూరల్: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోవు ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఆయన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జంగమ కార్పొరేషన్ డైరెక్టర్ పుష్పావతి, జెడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ విద్యావతి, మాజీ ఎంపీపీ కుమారస్వామితో కలసి మండలంలోని జుంజురాంపల్లి, మలకాపురం, రేకులకుంట, బొమ్మక్కపల్లి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పే చంద్రబాబును నమ్మొద్దన్నారు. ప్రజా సేవకుడిగా పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌కు వచ్చే ఎన్నికల్లో అండగా ఉండాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషా, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, బోర్‌వెల్ నాగిరెడ్డి, శివారెడ్డి, ఎంపీటీసీలు సురేష్ , లక్ష్మి, శివప్ప, సర్పంచ్‌లు ఎర్రిస్వామిరెడ్డి, గొల్ల చంద్రకళ, నాయకులు మఠం జగదీష్, మఠం మంజునాథ, మఠం నగేష్ , మఠం రుద్రముని, హనుమంతరాయుడు, సీతారామిరెడ్డి, మలకాపురం నాగరాజు, గోపాల్, రాయంపల్లి రామాంజినేయులు, రాయంపల్లి నగేష్, బీఎన్ హళ్లి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రైల్వే స్టేషన్ అభివృద్ధికి చర్యలు

కళ్యాణదుర్గం: రాయదుర్గం రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సౌత్ వెస్టన్ రైల్వే అధికారులకు లేఖ రాశారు. స్పందించిన సౌత్ వెస్టన్ రైల్వే హుబ్లీ జనరల్ మేనేజర్ సంజీవ్ కిశోర్ మంగళవారం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఎంపీకి లేఖలో పలు సమాధానాలిచ్చారు. రాయదుర్గం రైల్వే స్టేషన్లో ప్రయాణికుల రిజర్వేషన్ విధానం ప్రస్తుతం పీఆర్ఎస్ కౌంటర్, రాయదుర్గం రైల్వే స్టేషన్లో ఒక కౌంటర్‌కు రోజుకు 39 టికెట్లు విక్రయం జరుగుతోంది. ఇది రైల్వే బోర్డు నిబంధనల ప్రకారం ప్రత్యేకమైన పీఆర్ఎస్ కౌంటర్‌ను అందించడానికి రోజుకు సగటున 180 పీఆర్ఎస్ టికెట్లు అందించాల్సి ఉందని జీఎం తెలిపారు. రాయదుర్గం రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జీ–5 కేటగిరీ కిందకు వస్తుందని, రైల్వే బోర్డు నిబంధనల మేరకు ప్లాట్ ఫారం షెల్టర్, ప్లాట్ ఫారం 1,2 రెండింటిలోనూ లైటింగ్ సౌకర్యం, ఫ్యానులు అందుబాటులో ఉంచామన్నారు. అదేవిధంగా సీటింగ్ ఏర్పాట్లు, వెయిటింగ్ హాల్, జెంట్స్, లేడీస్, దివ్యాంగులకు మరుగుదొడ్లు ప్లాట్ ఫారం–2లో అందుబాటులో ఉంచామన్నారు. తాగునీటి సౌకర్యం నిర్మాణంలో ఉందన్నారు. ప్రస్తుతం నడుస్తున్న రైళ్లు బేసి సమయాల్లో నడుస్తున్నాయన్నారు. రైలు నంబర్ 16545/16546 (పాత రైలు నం.56909/56910) యశ్వంత్‌పూర్– కరటగి– యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరించామని, ఈ రైలును కరటగి వరకూ పొడిగించిన తర్వాత కళ్యాణదుర్గం/ రాయదుర్గం, బళ్లారి మధ్య డీఈఎంయూ రేకుల కొరత తీవ్రంగా ఉందన్నారు. బళ్లారి, కళ్యాణదుర్గం సమీపంలో నిర్వహణ సౌకర్యాలు లేవన్నారు. దీంతో బళ్లారి–కళ్యాణదుర్గం, రాయదుర్గం సెక్షన్‌లో ప్రస్తుతం డీఈఎంయూ రైళ్లను నడపడం సాధ్యం కాదని జీఎం స్పష్టంచేశారు.